# తొలి వెలుగు

సోమవారం,
27 సెప్టెంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ — తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## ఆ చల్లని సముద్రగర్భం..!



లండన్, తొలివెలుగు: ఫోటో..కొందరికి దిగడం ఇష్టం. మరికొందరికి తీయడమంటే సరదా.ఇంకొందరికీ అదే హాబీ.అలాంటి ఛాయాచిత్ర ప్రియుల కోసం నిర్వహించే పోటీల్లో ఒకటైన.. 2021 ఓషన్ ఫోటోగ్రఫీ అవార్డ్సును ప్రకటించారు.వీటిలో ఐమీ జాన్..ఓషన్ ఫోటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దాల్ లేక్ సాక్షిగా..!



శ్రీనగర్, తొలివెలుగు: జమ్మూకాశ్మీర్ దాల్ సరస్సు దగ్గర అద్భుతమైన విన్యాసాలతో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కనువిందు చేసింది.భారత్ స్వాతంత్ర్యం పొంది 75ఏళ్లయిన సందర్భంగా ఆజాదీ కా అమృత్‌మహోత్సవాలు జరుపుతోంది కేంద్రం.ఈ క్రమంలోనే ఎయిర్ షో, స్కై డైవింగ్ నిర్వహించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇక ప్రత్యక్ష విచారణ




ఢిల్లీ, తొలివెలుగు: న్యాయ వ్యవస్థలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఉండాలన్నారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ.ఢిల్లీలో మహిళా న్యాయవాదుల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు సన్మాన కార్యక్రమం జరిగింది.దీనికి హాజరైన ఎన్వీ రమణ..దసరా తర్వాత కోర్టుల్లో ప్రత్యక్ష విచారణ ప్రారంభిస్తామని చెప్పారు.దీనివల్ల న్యాయమూర్తులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని..న్యాయవాదులకే కొన్ని సమస్యలు ఉంటాయన్నారు. లా కాలేజీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు సీజేఐ.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## జయహో భారత మీడియా



వాషింగ్టన్, తొలివెలుగు:భారత ప్రధాని మోడీతో ద్వైపాక్షిక సమావేశం సందర్భంగా..అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఇండియన్ మీడియాపై ప్రశంసలు కురిపించారు.అమెరికన్ ప్రెస్ కంటే భారతీయ మీడియా మెరుగైన ప్రవర్తనను చూపిస్తుందని కొనియాడారు. జో బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి నేరుగా సమావేశమైన ఇరువురూ.. పలుమార్లు పరస్పరం చమత్కరిస్తూ సంభాషించారు.నాకు తెలిసి వాళ్లేం చేయాలనుకుంటున్నారో..దాన్నే రాస్తారు.అమెరికన్ ప్రెస్ కంటే ఇండియన్ ప్రెస్ చాలా మెరుగ్గా ప్రవర్తిస్తుంది.మీకు అభ్యంతరం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## "పంచ్" తంత్రం



హుజూరాబాద్, తొలివెలుగు:హుజూరాబాద్ ఉప ఎన్నిక ఎప్పుడుంటుందో కానీ..పార్టీల ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఈటల రాజేందర్ రోజూ ఏదో ఓ ఏరియాకు వెళ్తున్నారు. టీఆర్ఎస్ ను ఉతికారేస్తున్నారు.బీజేపీలో ఉన్నవారికి దళితబంధు ఇవ్వమని గులాబీ నేతలు అంటున్నారని..మిస్టర్ సీఎం తెలంగాణ నీ జాగీరు కాదంటూ ఘాటైన కామెంట్సే చేస్తున్నారు.ఇటు మంత్రి హరీష్ రావు కూడా తగ్గేదే లే అంటూ ఈటలపై కౌంటర్ ఎటాక్ ను కొనసాగిస్తున్నారు.గడియారాలు,బొట్టు బిళ్లలు పంచటం కాదు..దమ్ముంటే సిలిండర్ ధర తగ్గించమని సవాల్ విసిరారు. హరీష్, రాజేందర్ మధ్య డైలాగ్ వార్ మామూలుగా జరగడం లేదు.ఈక్రమంలో ఇద్దరూ ఒకే పల్లవి అందుకోవడం ఆసక్తికరంగా మారింది. ఇది కురుక్షేత్ర సంగ్రామం..ధర్మానికి అధర్మానికి మధ్య యుద్ధం జరుగుతోందని ఈటల ప్రచారంలో అంటున్నారు.అయితే హరీష్ కూడా ధర్మానికి, అధర్మానికి మధ్య యుద్ధం సాగుతోందని చెబుతున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బీసీ బంధు ఎప్పుడు:బండి

సిరిసిల్ల, తొలివెలుగు: తెలంగాణలో బీసీ బంధు పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్‌చేశారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. బీసీల సమస్యలను గుర్తు చేస్తూ సీఎం కేసీఆర్ కు బహిరంగ లేఖ రాశారాయన.అర్హులైన హొప్రతీ ఒక్క బీసీ కుటుంబానికి రూ. 10 లక్షల సాయం అందించాలన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# హంతకులెవరు?

## నాలా కంటే ప్రమాదం..సర్కారీ నిర్లక్ష్యం






**హైదరాబాద్, తొలివెలుగు:**

మళ్లీ మళ్లీ అదే నిర్లక్ష్యం.. మళ్లీ మరో నిండు ప్రాణం. చినుకు పడితే సముద్రంలా మారే రాజధానిలో.. ఎక్కడో ఓచోట ఆనకొండలా నోర్లు తెరుచుకునే మ్యాన్‌హోల్స్..నాలాలు.అయినా కళ్లు తెరవని జీహెచ్ఎంసీ అధికారులు..వీళ్ల నిర్లక్ష్యమే..ఇప్పుడు మణికొండలోని డ్రైనేజీలో పడి గల్లంతైన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ రజనీకాంత్ కుటుంబాన్ని రంపపు కోతకు గురిచేస్తోంది.రజనీకాంత్ కోసం రెండు డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి.నాలాలు కలిసే చోట,నెక్నాంపూర్ చెరువు వద్ద కూడా అన్వేషిస్తున్నారు.కానీ ఫలితం లేకుండాపోయింది.ఈ దారుణాలు ఇంకా ఎంతకాలం అని నగరవాసులు సీఎం కేసీఆర్, హైదరాబాద్ పై ప్రత్యేక దృష్టి పెట్టే మంత్రి కేటీఆర్‌లను ప్రశ్నిస్తున్నారు.

- విశ్వ "నరకం"లో ఇంజనీర్ గల్లంతు
- ఒక్క ఏడాదిలోనే ఎన్ని ప్రాణాలో..?
- పన్నెండేళ్ల చిన్నారి సుమేధ నుంచి..
- యువకులు, వృద్ధుల దాకా..ఇలా ఎందరో!
- ప్రశ్నిస్తే కేసులు పెట్టే మంత్రిగారూ..!
- ఈ బాధిత కుటుంబానికి ఏం జవాబిస్తారు?
- నిలదీస్తున్న అభాగ్యనగర వాసులు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# గులాబ్ గుబులు

## ముంచుకొచ్చిన తుపాను — తెలంగాణలో రెడ్ అలర్ట్

**విశాఖపట్నం,
హైదరాబాద్, తొలివెలుగు:**



గులాబ్ తుపాను శ్రీకాకుళం జిల్లాలో తీరాన్ని తాకింది.తుపాను దెబ్బకు ఆంధ్రా,ఒడిశాలు వణికిపోతున్నాయి.అటు..ఉత్తరాంధ్రలో విస్తారంగావర్షాలుకురుస్తున్నాయి. తుపాను నేపథ్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో రెడ్అలెర్ట్ జారీఅయింది. ఏపీ సీఎం జగన్ కు ప్రధాని మోడీ ఫోన్ చేశారు.తుఫాన్ వల్ల కలిగే నష్టం..ప్రస్తుత పరిస్థితులు, తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు..కేంద్రం నుంచి సాధ్యమైనంత మేరకు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.అందరి శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నానంటూ ట్వీట్ చేశారు మోడీ. ఉత్తరాంధ్రలో రెండ్రోజులు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖ తెలిపింది.ఒకటి,రెండు చోట్ల అత్యంత భారీ వర్షాలు పడతాయని పేర్కొంది.తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అభివృద్ధితోనే అడ్డుకట్ట



ఢిల్లీ, తొలివెలుగు:

మావోయిస్టుల కట్టడి విషయంలో వెనక్కి తగ్గేది లేదనే సంకేతాలు ఇచ్చింది కేంద్రం.ఢిల్లీలో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంలతో హోంమంత్రి అమిత్ షా సమావేశమయ్యారు. భేటీలో బీహార్, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఏపీ హోంమంత్రి, ఛత్తీస్ గఢ్, కేరళ, బెంగాల్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రాల్లో శాంతి భద్రతలు, అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు నేతలు.ఈ సందర్భం గా నాలుగేళ్లలో నక్సల్స్‌ప్రభావం తగ్గిందని.. హోంశాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో రోడ్లు,వంతెనలు,ఆరోగ్య కేంద్రాలు,స్కూళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యమంత్రులతోపాటు, డీజీపీలు, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# టన్నుల్లో మత్తు..యువతరం చిత్తు





- రూ.21 వేల కోట్ల డ్రగ్స్ మూలాలేంటి?
- ఇంత భారీగా దేశంలోకి ఎలా?
- యువతను నిర్వీర్యం చేసే కుట్ర?
- ఆయుధాల కొనుగోలు కోసమా?
- వెడ్డింగ్ కార్డ్స్ రూపంలో.. కంటైనర్స్‌లో
- ఆఫ్ఘన్, పాక్, మయన్మార్ నుంచి!

**అహ్మదాబాద్,తొలివెలుగు:**

గుజరాత్ డ్రగ్స్ రాకెట్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అధికారులయితే రూ.21 వేల కోట్ల హెరాయిన్ మూలాలను కనిపెట్టే పనిలోఉన్నారు.ఇంత భారీ స్థాయిలో డ్రగ్స్ రవాణాకు కారణాలేంటి..?దేశంలో యువశక్తిని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందా..?ఉగ్రమూకల ఇన్వాల్వ్‌మెంట్ ఇందులో ఉందా? ఇలాంటి ఎన్నో అనుమానాలు తెరపైకి వస్తున్నాయి.ముందుగా మనీలాండరింగ్ కోణంలో రంగంలోకి దిగిన ఈడీ పలు విషయాలను కనిపెట్టింది.ఇటు ఎన్ఐఏ ఉగ్రవాద కోణంలో దృష్టి పెట్టి దర్యాప్తు ప్రారంభించింది.డ్రగ్స్ అమ్మకం ద్వారా వచ్చే డబ్బుతో ఆయుధాలు కొనుగోలు చేయాలని ఉగ్రవాదుల ప్లాన్‌గా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో నార్కో టెర్రరిజం పదంపై సర్వత్రా చర్చ జరుగుతోంది.ఎన్సీబీ లెక్కల ప్రకారం జనవరి, జూలై మధ్య 3,040 కిలోల హెరాయిన్ ను పట్టుకున్నారు.4,30,264 కిలోల గసగసాలు, 3,35,052 కిలోల గంజాయి,215 కిలోల ఎసిటిక్ యాన్ హైడ్రైడ్ స్వాధీనం చేసుకున్నారు.ఇవికాకుండా ఇంకా పలు రకాల డ్రగ్స్‌ను గుర్తించారు. నిజానికి భారత్‌లో హెరాయిన్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నారని తేలింది.అందుకే రానురాను దాని స్మగ్లింగ్ ఎక్కువవుతోంది.ఇక నల్లమందు సంగతి సరేసరి. మన దేశంలోనే దీన్నిసాగుచేస్తుంటారు. ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్న ప్రశ్న ఏంటంటే..ఇంత టైట్ సెక్యూరిటీ, నిషేధాజ్ఞలు ఉన్నా డ్రగ్స్‌ను దేశంలోకి ఎలా తీసుకొస్తున్నారని. మనదేశానికిఎక్కువగా ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, మయన్మార్ నుండి డ్రగ్స్ సరఫరా అవుతున్నాయి. దీనికోసం భూమి, సముద్రం, ఆకాశ మార్గాలను ఎంచుకున్నారు స్మగ్లర్లు. చిన్న చిన్న బ్యాగుల్లో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సర్కార్ నౌకరీ..

అడుక్కుంటేనే బతికేది!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మార్చాల్సింది ముఖ్యమంత్రిని!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

ఉత్కంఠ పోరులో

## చెన్నై సూపర్ విక్టరీ



**పూర్తి కథనం..** https://tolivelugu.com/

తొలి వెలుగు www.tolivelugu.com



# ఇల్లు కూల్చారు.. రోడ్డున పడేశారు

## ● ఓ దళిత వృద్ధురాలి గోస



ఉప్పల్, తొలివెలుగు:

ఓట్ల కోసం దళిత బంధు వంటి పథకాలతో ఊదరగొడుతున్న సీఎం గారూ..ఒక్కసారి ఇటు చూడండి.దళిత బంధు పేరుతో పదిలక్షలు దేవుడెరుగు..ముందుచూపు లేని అధికారు లు కొందరు..ఓ 70ఏళ్ల దళిత వృద్ధురాలుకు నిలువనీడ లేకుండా చేసిన దుర్మార్గమిది.ఇల్లు పాతదయిందన్నారు..ఏవేవో రూల్స్ చెప్పి కూల్చేశారు.సాయం చేస్తాం..డబ్బులు ఇస్తాం..ఇంటి నిర్మాణానికి తోడ్పడతామని ఎన్నో చెప్పారు.10 నెలలు దాటింది. న్యాయం చేయమని అడిగేందుకు వెళ్తే పట్టించుకునే నాథుడు లేడు.70 ఏళ్ల వయసులో ఏం చేయాలో..ఎవరిని అడగాలో తెలియని దీనస్థితిలో ఉంది ఆ దళిత వృద్ధురాలు.ఉప్పల్‌లోని భరత్ నగర్‌లో మోత్కుపల్లి నర్సమ్మ అనే దళిత వృద్ధురాలు జీవనం సాగిస్తోంది.భర్త లేడు పెద్ద కుమారుడు మరణించాడు. చిన్న కొడుకు తాగుబోతు. అతడి భార్య కూడా చనిపోయింది. మనమరాలు, తాగుబోతు కొడుకుతో కలిసి ఉంటోంది నర్సమ్మ. అయితే గతేడాది వీరు ఉంటున్న పెంకుటిల్లు శిథిలావస్థకు చేరిందని జీహెచ్ఎంసీ అధికారులు కూల్చేశారు. తక్షణ సహాయంగా డబ్బులు చెల్లిస్తామన్నారు. కానీ.. పది నెలలు దాటినా ఇంతవరకు సాయం అందలేదు.

# అడుగడుగునా జనం.. సమస్యల గళం

సిరిసిల్ల, తొలివెలుగు:





- ● చాకలి ఐలమ్మ జయంతి : నివాళి
- ● మిడ్ మానేరు నిర్వాసితుల గోడు
- ● నేతన్నలకు బండి ఆపన్నహస్తం
- ● అడుగడుగునా సర్కారీ వ్యతిరేకతే..!

బీజేపీ చీఫ్ బండి సంజయ్ పాదయాత్ర సాగుతున్న ప్రతి చోట జనం భారీగా తరలి వస్తున్నారు. తమ సమస్యల చిట్టా విప్పుతున్నారు. ఒకరు భూనిర్వాసితులైతే,మరొకరు బతుకుతెరువు లేని నేతన్నలు, మరోచోట బతక లేని రైతులు, అసలు బతుకుమీద ఆశపోతున్న నిరుద్యోగులు. బాధితులు ఎవరైనా..బండిని కలిసి తమగోడు వెళ్లబోసుకుంటున్నారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజా సంగ్రామ యాత్ర కొనసాగుతోంది.ఆదివారం యాత్ర ప్రారంభానికి ముందు తెలంగాణ సాయుధ పోరాట నిప్పురవ్వ చాకలిఐలమ్మజయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు బండి.బద్దెనపల్లి నుంచి పాద యాత్ర ప్రారంభించిన బండి.. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. కొయ్యడ దేవయ్య కుటుంబాన్ని కలిసి వారి ఆరోగ్య పరిస్థితులు, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు బండి సంజయ్. కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బండి పాదయాత్రలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు మిడ్ మానేరు భూనిర్వాసితులు,

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## మన జాతి సంపద..మనకే




న్యూయార్క్, తొలివెలుగు:అమెరికా నుంచి భారత్ బయలుదేరే ముందు ప్రధాని మోడీకి అద్భుతమైన కానుకలను అందజేసింది అగ్రరాజ్యం.157 కళాకృతులు, పురాతన వస్తువులను అందించింది. నిజానికి ఇవి మన దేశానికి చెందినవే.అక్రమ రవాణా ద్వారా అమెరికాకు చేరాయి.ఆ సందర్భంగా వాటిని మోడీ ఎంతో ఆసక్తిగా పరిశీలించారు.ఈ పురాతన విగ్రహాలు,వస్తువులు 11వ శతాబ్దం నుంచి 14వ శతాబ్దానికి చెందినవి.వాటిలో లక్ష్మి నారాయణ, బుద్ధుడు,విష్ణువు,శివపార్వతి,24 మంది జైన తీర్థంకరులు,బ్రాహ్మీ, నందికేశుల ప్రసిద్ధ భంగిమలతో అలంకరించబడిన విగ్రహాలు ఉన్నాయి. ప్రధాని మోడీ వీటిని తనతో పాటు భారత్ కు తీసుకొచ్చారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## భార్య గొంతు కోసి..తర్వాత..!

హైదరాబాద్, తొలివెలుగు:కాళ్ల పారాణి ఆరకముందే ఓ నవ వధువు విగతజీవిగా మారింది.కంటికిరెప్పలా కాపాడతానని ప్రమాణం చేసిన భర్తే కిరాతకుడిలా మారాడు.గొంతు కోసి హత్య చేశాడు.బాచుపల్లి ప్రగతినగర్‌లో ఉంటున్నకిరణ్, సుధారాణిలకు ఈమధ్యే పెళ్లయింది.కానీ..ఏమైందో ఏమో..భార్యను చంపి,తర్వాత తన చేయి కోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## బందిపోరాలో ముష్కర వేట

శ్రీనగర్, తొలివెలుగు:జమ్మూకాశ్మీర్ లో ఉగ్రవేట కొనసాగుతోంది. ముష్కరులు తల దాచుకున్న ప్రదేశాలపై నిఘా వర్గాలకు సమాచారం రావడం ఆలస్యం యాక్షన్‌షురూ అవుతోంది. తాజాగా బందిపోర లో ఉగ్రవాదులుఉన్నారనే సమాచారంతో భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి.ఈక్రమంలో ముష్కరులు కాల్పులకు తెగ బడ్డారు. దీంతో ఎదురుకాల్పులు జరిపారు సైనికులు.ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు.ఘటనపై జమ్మూ కాశ్మీర్ పోలీసులు మీడియాకు వివరించారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# డ్రగ్స్ ఇచ్చి మరీ..!

## ●గ్యాంగ్ రేప్‌లో షాకింగ్ నిజాలు

థానే, తొలివెలుగు:



మహారాష్ట్ర డోంబివిలీ ఘటనలో సంచలన నిజాలు బయటకొస్తున్నాయి. బాధితురాలిపట్ల అత్యంత క్రూరంగా వ్యవహరించారు నిందితులు.అత్యాచారానికి ముందు డ్రగ్స్ ఇచ్చారు. కొన్ని సార్లు మద్యం తాగించారు. ఈ అరాచకాలన్నీ పోలీసుల విచారణలో ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. థానే జిల్లాలో డోంబివిలీలో15 ఏళ్ల బాలికపై 33 మంది అత్యాచారం చేసిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. దాదాపు 8 నెలలుగా ఈ ఘోరం సాగింది.ముందుగా జనవరి 29న అదే ప్రాంతానికి చెందిన అబ్బాయి ప్రేమ పేరుతో బాలికను లొంగదీసుకున్నాడు. ఇద్దరూ సన్నిహితంగా ఉన్నప్పుడు వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేశాడు.మళ్లీ ఫిబ్రవరి 21న ఇంకోసారి అత్యాచారం చేశాడు. ఆ సమయంలో కూల్ డ్రింక్‌లో తెల్లటి పౌడర్ లాంటిది కలిపాడని బాధితురాలు పోలీసులకు వివరించింది. తనపై అత్యాచారం చేసిన 33 మందిలో చాలామంది డ్రగ్స్, మద్యం తాగించినట్లు వాపోయింది బాధితురాలు. కొందరు హుక్కా కూడా తాగించారని తెలిపింది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# హస్తం కోసం గులాబీ..!

హుజూరాబాద్, తొలివెలుగు:




హుజూరాబాద్ ఉప ఎన్నికలో గెలిచేందుకు టీఆర్ఎస్ అనేక సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తోంది. ఎన్ని చేసినా,ఎంత చేసినా ఓటమి భయం మాత్రం ఆ పార్టీని వెంటాడుతూనే ఉంది.సాధారణంగా హోపోటీలో ఎంత తక్కువ మంది బరిలో ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలు భావిస్తుంటాయి. కానీ హుజూరాబాద్‌లో మాత్రం అధికార పార్టీ ఆలోచన అందుకు విరుద్ధంగా ఉంది.ప్రస్తుతం అక్కడ బీజేపీతో తలపడుతున్న టీఆర్ఎస్.. అనూహ్యంగా కాంగ్రెస్ రాక కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తోంది. కాంగ్రెస్ తమ అభ్యర్థిని ఎప్పుడు ప్రకటిస్తుంది? ఎప్పుడు ప్రచారం లోకి దిగుతుంది? అసలు ఎవరిని నిలబెడుతుంది? వంటి ప్రశ్నలతో గులాబీ నేతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కోసం టీఆర్ఎస్ ఎదురు చూడటమేంటి?ఆ పార్టీ అంత అవసరం ఏమిటి?అంటే..దాని వెనుక పెద్ద కథే ఉంది.ప్రస్తుతం హుజూరాబాద్‌లో బీజేపీ, టీఆర్ఎస్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది.ఇంకా చెప్పాలంటే బీజేపీనే లీడ్‌లో ఉందన్న

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# కేరళ.. ఇప్పటికీ విలవిల

ఢిల్లీ, తొలివెలుగు: దేశంలో కరోనా కేసులు కాస్త తగ్గుముఖం పట్టాయి.గత 24గంటల్లో 14,88,945మందికి పరీక్షలు చేయగా.. 28,326 కేసులు బయటపడ్డాయి.తాజా కేసుల్లో 16వేలు కేరళ నుంచే ఉన్నాయి. కొత్తగా 260 మంది చనిపోయారు.దీంతో మొత్తం మృతుల సంఖ్య 4,46,918కి పెరిగింది.రికవరీ రేటు 97.77 శాతానికి చేరింది.మరోవైపు దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. కొత్తగా 68,42,786 మందికి టీకాలు వేయగా.. మొత్తం డోసుల సంఖ్య 85,60,81,527కి చేరింది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## పీకే పేకాటకే పనికొస్తాడు!

విజయవాడ, తొలివెలుగు: రిపబ్లిక్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ వర్గాలు రగిలిపోతున్నాయి.మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ ఘాటైన విమర్శలు చేశారు.పవన్ కళ్యాణ్ బ్లాక్‌లో టిక్కెట్లు అమ్ముకుని బతకాలనుకునే వ్యక్తినీ.. సినిమా టికెట్లు ప్రభుత్వం అమ్మితే తప్పేంటని ప్రశ్నించారు.తమపై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు.ఫాంహౌస్‌లో కూర్చుని పేకాట ఆడడానికి తప్ప పవన్ దేనికీ పనికిరారని మండిపడ్డారు వెల్లంపల్లి. అసలు చిరంజీవి లేకపోతే ఆయన జీరో అని అన్నారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## మూడు కొబ్బరిచిప్పలు..ఆరు కబ్జాలు

విజయవాడ, తొలివెలుగు: మూడు నెలల్లో మంత్రి పదవి పోతుందన్న భయంతో వెల్లంపల్లి శ్రీనివాస్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని జనసేన అధికార ప్రతినిధి పోతిన మహేష్ అన్నారు. అసలు..వెల్లంపల్లి చరిత్ర విజయవాడలో ఎవరిని అడిగినా చెబుతారని.. తాడేపల్లి ప్యాలెస్‌లో ఆయనకు ఎంట్రీ లేదని విమర్శించారు. దేవుడి ఆస్తులు కబ్జా చేస్తూ..పవన్‌ను తిడతారా అంటూ మండిపడ్డారు.వెల్లంపల్లి సినిమా తీస్తే కామెడీ బాగా పండుతుందని సెటైర్లు వేశారు పోతిన మహేష్.ఆ మూవీకి మూడు టైటిల్స్ ను కూడా సూచించారు.మూడు కొబ్బరి చిప్పలు..ఆరు కబ్జాలు,బందర్ రోడ్డులో భూం భూం,వన్ టౌన్ వెస్ట్ లో వేస్ట్ ఫెలో అనే పేర్లతో వెల్లంపల్లి సినిమా తీస్తే సూపర్ హిట్ అవుతుందని ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికల సమయంలో ప్రచారం కోసం పవన్ కళ్యాణ్‌ని బతిమలాడుకున్న చరిత్ర మర్చిపోయావా అని నిలదీశారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## తేజ్ కోమాలోనే ఉన్నాడా?

హైదరాబాద్, తొలివెలుగు:రిపబ్లిక్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భావోద్వేగంతో మాట్లాడారు.తేజ్ యాక్సిడెంట్ విషయమై మీడియా సంస్థలపై కూడా మండిపడ్డారు. సమాజంలో ఎన్నో సమస్యలు ఉంటుండగా తేజ్ అలా పడ్డాడు..ఇలా పడ్డాడు అంటూ అడ్డగోలుగా కథనాలు ప్రసారం చేశారంటూ ఫైర్ అయ్యాడు. అయితే మాటల్లో మాటగా తేజ్ ఇంకా కళ్ళు తెరవకుండా కోమాలో పడి ఉన్నాడు అని అన్నారు పవన్ కళ్యాణ్.దీనితో అభిమానులు అయోమయంలో పడ్డారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# ప్రధాని ఐతే తప్పేంటి?

## ● కేంద్ర మంత్రి సంచలనం

ఢిల్లీ, తొలివెలుగు:



కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీపై హోకేంద్ర మంత్రి,ఆర్‌ఐపీ అధినేత రాందాస్ అథవాలే సంచలన వ్యాఖ్యలు చేశారు.దేశానికి ఆమె ప్రధాని మంత్రి ఎందుకు కాకూడదని ప్రశ్నించారు.భారతీయ మూలాలు ఉన్న కమలా హ్యారీస్ అమెరికా ఉపాధ్యక్షురాలు అయినప్పుడు.. సోనియా గాంధీ దేశ ప్రధాని అయితే తప్పేముందని అన్నారు. 2004లో యూపీఏ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడే కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రధాని కావాల్సి ఉందని రాందాస్ అథవాలే చెప్పారు. రాహుల్ నేతృత్వంలో పార్టీ ఎదగటం కష్టమని అథవాలే అభిప్రాయపడ్డారు. భారత పౌరసత్వం ఉండి,లోక్ సభ సభ్యురాలు అయినప్పటికీ..విదేశీ మూలాలు ఉన్నాయని ఆరోపించడం అర్థరహితమని అభిప్రాయపడ్డారు. ఇండోర్ మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## శేఖర్ కమ్ములపై వీహెచ్పీ ఫైర్



హైదరాబాద్, తొలివెలుగు:

నాగచైతన్య, సాయిపల్లవి హీరో హీరోయిన్లుగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం లవ్ స్టోరీ.అయితే ఈ సినిమాకి సంబంధించి ఓ సన్నివేశం విషయంలో హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఆ సీన్ ఏంటంటే పూజ గదిలో లక్ష్మీదేవితో పాటు జీసస్ ఫోటో పెట్టారు శేఖర్ కమ్ముల.ఇది సరైనది కాదని. పూజగదిలో జీసస్ ఫోటో ఎలా పెడతారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలా ఇతర మతాల విషయంలో చేయగలరా అంటూ శేఖర్ కమ్ములను నిలదీశారు. హిందూ దేవుళ్ళను అవమానించటం ఫ్యాషనైపోయిందన్నారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/